ఊహాకందని నిజం!

శ్రీ సింగరాజు సుధాకర్

బోసుబాబుని హత్య చేశారన్న వార్త దావానలంలా పాకిపోయింది. ఆ వార్త సంతోషమ్మ గుండెల్లో తూటాల్లా గుచ్చుకున్నట్లు అయింది. అవును! కురుపు కోతకు ఏ మందు తీసుకోగలదు? తన ఎదలోని బాధను ఏ విధంగా చెప్పుకోగలదు? తన ఎదలోని దుఃఖాన్ని రగిలించిన కొనలేని మనస్సులోనే కుళ్ళి పోతోంది. మనసుకి సాంత్వనకి సంతోషమ్మ తండ్రి ఎంతో బాధపడ్డాడు! పితృతోని జనులంతా విలపించారు. కష్టిర్ళు కార్చారు! సంతోషమ్మ కంటే వెలుగునిచ్చే అర్చి వేసిన కసాయి వాళ్ళ కనికరం తిట్టారు! సంతోషమ్మ పై సానుభూతి చూపారు.

క్షణాలు, నిముషాలు గడుస్తున్నాయి! బోసుబాబు మిత్రులు, కాలేజీ లెక్చరర్లు వచ్చి సానుభూతి ప్రకటించారు. బోసుబాబు గుణగణాలను ప్రశంసించారు. ఇట్లా సాయంత్రం వరకు వచ్చి చూసి వెళ్ళుతూనే వున్నారు. టికెట్ పడుతోంది. బోసుబాబు మృత దేహాన్ని తుప్పు గుచ్చాలతో అలంకరించి పూలరేగుతూ శ్మశాన వాటికకు చేర్చారు. !

చితి మండు తున్నది. సంతోషమ్మ దూరంగా ఒక బండపై కూర్చుంది. "ఇది చూడటానికే ఈ వృద్ధాప్యంలో నన్నింకా బ్రతికించావా భగవాన్" అనుకుంది.

శ్మశాన కాపరి ఒక కర్రతో చితిని కెలుకుతూ మీరింకా వెళ్ళి పోవచ్చు" అన్నాడు!

కూతుర్ని నడిపించుకు వెళు తున్నాడు సంతోషి తండ్రి.

బాధ నిండిన హృదయంతో బరువుగా అడుగులు వేస్తూ ఇంటికి చేరింది సంతోషమ్మ! అన్నం తిన బుద్ధి పుట్టలేదు. తోబుట్టువులు పడుకుంటే కాని అర్ధరాత్రి నిద్రపట్ట లేదు. ఆమెలో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి!

"బోసుబాబుని ఎవరు హత్య చేశారు!... ఎందుకు చేయాల్సి వచ్చింది?.... నా బోసు అంత కాని పనేం చేశాడు?.... ఎప్పుడూ నీతి తప్పలేదే... ఎవరికీ అన్యాయం తలపెట్టలేదే.... తండ్రి అంతటి వాణ్ణి చేయాలని కలలు కన్నానే, వాడి చదువుకోసమే నాశక్తి నంతా ధారపోసి పైసా పైసా కూడబెట్టానే.... వాడి చదువు పూర్తి అయితే నా కొనవూపిరికి వాడు ప్రాణవాయువు అవుతాడను కొన్నానే, అటువంటి ఈనాడు నా ఆశకు నంకెళ్ళు తొడిగి నా బోసు బాబుని బలి తీసుకున్న కసాయి గుండె ఎవరిది?... దీనివలన అతనికి కలిగిన లాభం ఏమిటి? ... ఈ విధంగా ఆమెలో ఆలోచనలు సాగుతున్నాయి. భోజనానికి మంచి పీళ్ళుత్రాగి ఒకసారి ఇల్లంతా చూసింది. బోసిగా వుంది. అది పెంకుటిల్లు ఒక్కటే గదైనా విశాలంగా వున్నది. వర్షాకాలం పై కప్పులోంచి పన్నగా జల్లు పడుతుంటుంది. అలాగే రోజులు గడుపుతోంది సంతోషమ్మ!

"బోసుబాబు లేకుండా ఈ ఇంట్లో జీవించడం ఎట్లా" అనుకునే సరికి నిస్సహాయ అవరించింది! "అసలు నా జీవితం ఇలా ఎందుకు తయారయింది. " అని ప్రశ్నించుకోంది. క్రమంగా సంతోషమ్మ ఆలోచనలు గతంలోకి పాగాయి!

"నాన్నా నాకీ సంబంధం ఇష్టంలేదు" సిగ్గు పడకుండా తన మనస్సులోని అభిప్రాయం తెలిపింది సంతోషి!

"పిచ్చిదానా నీ ఇంకేమమ్మా ముహూర్తం పెట్టేస్తాను" ఆనందంతో అన్నాడు సంతోషి తండ్రి.

"ఏమోనండి నాకెందుకో బాధగావుంది. కుర్రాడు బాగానే వున్నాడు కోండి కాని మిలటరీలో ని సిపాయికి ఇవ్వాలంటే నాకెందుకో భయంగా వుంది అంది సంతోషిల్లి.

"భయ మెందుకమ్మా?... ఆయనేమన్నా పులా—రాక్షసి భయపడటానికి? వీరజవాన్ ఒక వీర జవాన్ భార్య అని చెప్పు కోడానికి నా కెంత గర్వంగా ఉంటుందో తెలుసా?... ఇక ప్రాణభయమంటావా మన నుదిటి రాత వెవరూ తప్పించలేరు. ఆనమయం ఏస్తే యుద్ధంలోనే కారు ఎక్కాడువ్వా మరణం తప్పదు. ! ఇటువంటి పిరికిఆలోచనలు నాసి నువ్వుకూడా ఈ పెళ్ళికి ఉ! అనవు" తల్లిలో అంది సంతోషి!

– "ఏమోనమ్మా అన్ని సితులూ నువ్వే చెబుతున్నావు ఇక నీకు నేను చెప్పేదేంటి ... సరే లోని ఇష్ట ప్రకారమే కాన్విండి ..."

"మా అమ్మ మంచిది" అంటూ తల్లిని కౌగలించుకుంది సంతోషి!

"వాళ్ళే నన్ను వదులు ... రేపు పెళ్ళయిన తర్వాత మీ ఆయనతో సరసా లాడుదుగానిలే"

"ఛీ పోవ్మా" అంటూ చిలిపిగా నవ్వింది సంతోషి.

చిన్నప్పుట నుండి ఏ లోటూ లేకుండా అల్లారు ముద్దుగా పెరిగింది సంతోషి. ఆనలు అందమంతా ఆమె పేరులోనే ఉందంటారు చాలామంది. సంతోషి ఒక్కతే సంతానం కనుక గారాబంగా పెంచారు తల్లి తండ్రులు. సంతోషి తండ్రి ఒక ఫ్యాక్టరీలో గుమాస్తా! సొంత పెంకుటిల్లు ఉంది. తనకి సరిపోగా మిగతా భాగం అద్దె కిచ్చాడు. వచ్చే జీతం, కిరాయితో ఏలోటూ లేకుండా సరిపోతుంది! సంతోషి చిన్నప్పటి నుండి చురుకుగా ఉండేది! ఎర్రటి ఎరుపు ముఖంలో కళ ఉట్టిపడుతుండేది! విచారం అనేది ముఖంలో ఎప్పుడూ కనిపించదు! ఎప్పుడు చూసినా ఆనందంతో ముఖం వెలిగిపోతుంటుంది! సంతోషి భర్తృ పోరం వరకూ చదివింది. ఇప్పుడు యవ్వనంలో అడుగు పెట్టింది. పాలపొంగు లాంటి వయసులో ఏవిత్రీక్రికి కలిగే సహజమైన కోరికలు సంతోషిలోనూ కలిగాయి. తండ్రి పెళ్ళి సంబంధాలు చూస్తున్నాడని తెలిసినప్పుడు సంతోషి మనసంతా ఆనందంతో నిండిపోయింది. "ఎటువంటి వారిని తన జీవిత భాగస్వామిగా ఎన్నుకోవాలి" అనుకుంది. తండ్రి తలుచుకుంటే మంచి సంబంధమే గదిలో కూర్చుని భర్తకి ఉత్తరాలు వ్రాసేది. ఆరోజు సారథి దగ్గరనుండి వచ్చిన ఉత్తర్వాన్ని ఆత్రుతతో విప్పింది సంతోషి.

"ప్రియమైన సంతోషి,

నీ ఉత్తరం అందిన రోజు నిజంగా నాకెంత ఆనందం కలిగిందో చెప్పలేను ... నేను తండ్రిని కాబోతున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది. ఆ వాక్యం చదవగానే నీ ఒడిలో వాలా లనిపించింది. నానీ ... ఇప్పట్లో సెలవు లేదు... నీవు నుంచి టానిక్కులు వాడు. వెలవెలా నేను పంపే డబ్బు సరిపోకపోతే రాయి. పంపుతాను. నువ్వుమాత్రం ఇబ్బంది పడకు! మనకి పుట్టబోయే బాబు గుమ్మడి పండులా ఉండాలి ... ఇంకా ఏమేమో రాయాలనుంది సంతోషి ... కాని ఆనందంలో మాటలు పెగలటం లేదు! ఇక ఉంటామరి.

ఇట్లు నీ
సారథి."

ఇంకోసారి పైనుండి క్రింది వరకూ ఉత్తరం చదువుకుని మడత పెడుతూ నవ్వుకుంది సంతోషి.

రోజులు గడుస్తున్నాయి. సంతోషికి నెలలు నిండాయి! భర్త దగ్గర నుండి ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి.

ఆరోజు రాత్రి సంతోషికి నెప్పులు ప్రారంభ మైనాయి! హాస్పిటల్‌లో స్పెషల్ వార్డ్‌లో చేర్చారు! ఆ రాత్రంతా తల్లి తండ్రీ అక్కడే ఉన్నారు. తెల్లవారు జామున గదిలో నుండి నర్స్ వచ్చి "మీ అమ్మాయికి కవల పిల్లలు ఇద్దరూ మగబిడ్డలే ... తల్లీ పిల్లలూ కులాసాగానే ఉన్నారు" అని చెప్పేసరికి ఆ తల్లీ తండ్రుల ఆనందం ఇంతా అంతా అని చెప్పలేం! కాసేపాగి గదిలోకి వెళ్ళారు. పాత్రిళ్ళలోని పసిబిడ్డలను చూసుకుని మురిపెంగా నవ్వుకుంది సంతోషి. "ఇద్దరూ సండంటే బిడ్డలు ... రతనాల మూటలు ..." అంటూ గుండెల్లో హత్తుకుంది.

ఆరోజే సంతోషి తండ్రి అల్లుడికి టెలిగ్రాం ఇచ్చాడు. "త్వరలోనే సెలవు శాంక్షన్ చేయించుకుని వస్తాను" అని సారథి దగ్గర నుండి ఉత్తరం వచ్చింది!

వదకొండో రోజుకల్లా సారథి వచ్చాడు. ముత్యాల్లాంటి బిడ్డల్ని చూసి మురిసిపోయాడు. బారసాల జరిపారు. బోసుబాబు, సూరిబాబు అని నామకరణం చేశారు. అందరినీ పిలిచి విందు చేశారు! అంతా కవల పిల్లల్ని కన్న సంతోషిని అభినందించారు. ముత్యాల్లాంటి బిడ్డలపై ముద్దులు కురిపించారు.

ఇరవై ఒకటవ రోజున ఇద్దరి పిల్లల్ని ఉయ్యాల్లోవేసి పేరంటం జరిపారు.

సంతోషికి సారథికీ కాలక్షేపం బాగానే జరుగుతోంది! ఇద్దరూ చెరో బిడ్డనీ ఎత్తుకుని ఆడిస్తూ, ఆడుకుంటూ ఆనందానుభూతి పొందేవారు. తమ బిడ్డల బంగారు భవిష్యత్తును గూర్చి ఎన్నో కలలు కన్నారు. భార్యా భర్త లిద్దరూ ఆప్యాయంగా బిడ్డల్ని ఆడిస్తూ, లాలిస్తూ ఉంటే సంతోషి తల్లి తండ్రి ఎంతో ఆనందించేవారు.

సారథి పెట్టిన నాలుగు నెలల పెలవు పూర్తయింది. భార్యా బిడ్డల్ని వదిలి వెళ్ళడానికి బాధగా ఉన్నా తప్పనిసరిగా డ్యూటీకెళ్ళాడు.

సారథి లేకపోవడం వలితగా ఉన్నా పిల్లల్ని ఆడించి లాలించడంతో వాలక్షేపం జరిగి పోయేది సంతోషికి.

రోజులు గడిచిపోతున్నాయి. భర్త దగ్గర నుండి సంతోషికి ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. తల్లికి రక్తపుపోటు, తమకూడా ఇంటివనుల్లో తల్లికి సాయపడేది.

జీవితంలో మనం అనుకున్న వన్నీ జరగవు! అనుకోని దేదో జరుగుతుంది. అదే సంతోషి జీవితంలో జరిగింది!

మనకి స్వాతంత్ర్యం లభించిన తరువాత మొదటిసారిగా పాకిస్తాన్ కాశ్మీర్‌పై దండయాత్ర జరిపింది. ప్రజలలో కల్లోలం చెలరేగింది. రజాకార్లు స్వైరవిహారం చేశారు. తత్ఫలితంగా ఎన్నో కుటుంబాలు ఆహుతి ఐనాయి. ఎంతోమంది స్త్రీలు మాన ప్రాణాలు కోల్పోయారు. అవేవో నాలు పొందారు. ఎంతోమంది కట్టుబట్టలతో వూళ్ళు విడిచి పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నారు!

సంతోషికి క్షణ మొక్క యుగంగా- ఉంది. ఏక్షణంలో ఏ రౌడీ మూకలు వచ్చి ఏ అఘాయిత్యం చేస్తారోనన్న భయం ... యుద్ధంలో భర్త ఏమవుతాడోనన్న ఆవేదనతో మానసికంగా శారీరకంగా కృశించి పోతోంది! సంతోషి తండ్రి కూతురికి ధైర్యం చెప్పేవాడే కాని ఏక్షణంలో ఏవార్త వినాల్సి వస్తుందోనని తనూ బాధ పడేవాడు!

ఓరోజు మధ్యాహ్నం 'టెలిగ్రాం' అంటూ పోస్ట్‌మన్ అరిచేసరికి సంతోషి గుండెల్లో రాయి పడినట్లయింది. భయం భయంగానే సంతోషి తండ్రి సంతకం పెట్టి తీసుకుని విప్పి చూశాడు. ఆయన నోటినుండి మాట రాలేదు. కళ్ళల్లో నీళ్ళు నిండాయి.

"నాన్నా... ఏమైనా ప్రమాదం జరిగిందా...." ఆత్రుతగా అంది సంతోషి.

"అమ్మా... నీకు జరగకూడని అన్యాయం జరిగిపోయింది. తల్లి సారథి ఇక మనకి లేదమ్మా...." అంటూ సంతోషిని కౌగలించుకొని ఏడ్చాడు.

"నాన్నా..." అంటూ కుల్లి కుల్లి ఏడ్చింది సంతోషి.

రక్తపు పోటుతో బాధపడుతున్న సంతోషి తల్లి ఈ వార్త వినగానే కూతురి దుఃఖాన్ని చూడలేక కళ్ళుమూసింది.

అటు కూతురి దుస్థితి ఇటు భార్య మరణం సంతోషి తండ్రిని క్రుంగదీశాయి.

నవమాసాలు మోసి కని మమతలు పంచి పెంచిన తల్లి మరణం, తన మెడలో తాళి గట్టి అనురాగాన్ని పంచి ఆప్యాయతగా పలకరించే భర్త మరణం... తండ్రిలేని బిడ్డల దుస్థితి తలుచుకునేసరికి సంతోషిలో దుఃఖం ఉప్పెనలా పొంగి పొర్లింది. అంతా చీడు స్తుంటే ఏమీ తెలియని అమాయక పసి బిడ్డలు "కెవ్"న ఏడుపు మొదలెట్టారు!

"బాబూ మీకు ఇంక నాన్నలేరు.. తండ్రి లేని బిడ్డలైనారు..." అంటూ పిల్లల్ని గుండెలో హత్తుకుని కుల్లి కుల్లి ఏడ్చింది. చుట్టుపక్కల వాళ్ళు ఓదార్చుతున్నారు.

సాయంత్రం అయింది. సంతోషి తల్లిని శ్మశానవాటికకి తరలించి దహన సంస్కారాలు జరిపారు!

రెండు రోజులు గడిచిపోయాయి. ఆరోజు పోస్ట్‌మన్ ఓపార్శిల్ తెచ్చి యిచ్చాడు. సంతోషి తండ్రి సంతకం పెట్టి పార్శిల్ విప్పి చూసాడు. అందులో ప్రభుత్వం వారు పంపిన సారథి తాలూకు వస్త్రాలు, బట్టలు వున్నాయి. సంతోషి వాటిని చూసి ఎంతో విలపించింది. భర్త చొక్కా జేబులో ఏదో కాగితం కనిపిస్తే తీసిచూసింది.

"ప్రియమైన సంతోషి, ఇదేనా చివరి ఉత్తరం! నా మరణ వార్త విని నువ్వెంత దుఃఖిస్తావో వూహించగలను...కానీ సంతోషి నేవెప్పుడూ నీ గుండెల్లోనే వుంటాను. నువ్వు ధైర్యంగా వుండు..నా బిడ్డలతో ఏబక్కడివైనా మిలిటరీ ఆఫీసర్‌గా చూడాలని ఎన్నో కలలు కన్నాను....నా కోరిక నెరవేర్చుతానని ఆశిస్తున్నాను... ఇంక రాయలేక పోతున్నాను. .....నా వూపిరి ఆగిపోతోంది.....

ఉత్తరం చదివిన సంతోషికి ఏడుపొగ లేదు.

యుద్ధం ముగిసింది. భారతీయులే గెలిచారు. యుద్ధంలో వీరమరణం పొందిన కొందరికి ప్రభుత్వం "పరమ వీరచక్ర" బిరుదునిచ్చి కుటుంబానికి ఆర్థికంగా సాయం పడింది. "పరమవీరచక్ర" బిరుదుతో పాటు పదిహేనువందల రూపాయలు సారథి కుటుంబానికి ప్రభుత్వం అందజేసింది. సంతోషి టూరదృష్టితో ఆ డబ్బు పిల్లల చదువుల కోసం బ్యాంకులో వేసింది!

కష్టాలతో తుకరు పట్టునట్టుగా కాలం గడిచిపోతోంది. సంతోషి పిల్లలనిద్దరినీ తెలు కళ్ళుగా చూసుకుంటూ పెంచి పెద్ద చేసింది. పిల్లలకి పూనా తెలిసింది. సంతోషి రాట్నం తిప్పి నూలు ఒడికేది. ఇంట్లో మనుషు వుంటే కాబట్టి పూర్లో కొంతమందికి బట్టలు కుట్టిస్తుండేది.

"దేనుండగా దీకి లిప్పులు ఎందుకమ్మా" అని తండ్రి అనేవాడు.

"అవునులేరుకో నాన్నా.. నువ్వూ పెద్ద వాడివైపోయావు...ఓరికి లేక పోయినా ఉద్యోగం చేస్తున్నావు! ఈ పిల్లలు పెద్దవాళ్ళయితే... వెళ్ళకి బట్టలు చెప్పాలంటే.. ఏదో చేతిల్లో డబ్బుల్లేక లేదు" అనేది సంతోషి.

సంతోషి పిల్లలిద్దరినీ బడిలో చేర్చింది! బోసు కరోసు సూరి కాస్త గడుసరి వాడు. చదువు మీద అంత శ్రద్ధ చూపేవాడు కాదు! ఎంతసేపూ ఆటలతో ఆటలు ఆడేవాడు! బోసు చదువులో చురుకుగా వుండేవాడు! సూరి చెబుతోపులు మరిగి చాలా పాడైపోయాడు! ఇంట్లో అల్లరి ఎక్కువ మాటు పడితే అంతరూపాడే వాడు! రోజూ డబ్బు అడిగి చేయకపోతే సమ్మాలకి పెట్టకుండా కీడిలు కాస్తేవాడు! తల్లి దబ్బుకిచ్చినప్పుడు దొంగ వాడుగా డబ్బులు దోచేవాడు! సంతోషి సూరిని సూర్దుకునికి ఎంతో ప్రయత్నించేది! సూరి పద్దెనిమిదు సంవత్సరాలు దాటిన వాడు అలా చెడిపోతుంటే ఎంతో బాధ పడేది! ఇదివో పిల్లలతో చెప్పుకుని అనుపు చెప్పుకోనే వాడు! సంతోషి మంచితనంగా ఎంతో చెప్పి చూసింది...కానీ లాభం లేక పోయింది! ఓరోజు పెట్టెలో దాచిన అరవై రూపాయలు తీసుకుని పారిపోయాడు. ఆ కవల పిల్లలలో ఒకడైన సూరిబాబు!

ఒ్యా కవల పిల్లల్ని ఇద్దరినీ రెండుకళ్ళుగా చూసుకున్నాను! గుండెల్లో దాచాను! మమతలు పంచి పెంచాను. దాని ఫలితం ఇదా... అనుకుంది సంతోషి.

పాత్యచేయబడ్డ బోసుబాబుని తలుచుకుని విద్యాలో...హత్యచేసి యావజ్జీవశిక్షకులో వైన సూరిబాబుని చూసి విలపించాలో...భర్త శోకపు తీర్చలేక పోయినందుకో బాధపడాలో తెలియక సంతోషమ్మ గుండెపట్టుకుని శూన్యంలోకి చూస్తుంటుంది.

నారంజారం ఆకాశవాణి

[జులై 9 వ తేదీ ఆదివారం నుంచి 15 వ తేదీవరకు]

ఈ వారం నేడు విస్తృత మొదటి కార్యక్రమం చలా ప్రధానమయిన కార్యక్రమం. తరగతి పూవు కాబుక". చిత్రకారులకలో భాగం! ఒక ప్రక్రియ. ఇది సంస్కృతులలో కూడా కొద్ది రచయితలే ప్రయోగించారు. వారిలో శూద్రకుడు రచించిన ఒక భాగానికి అనువాదం. అనువాద కర్త శ్రీ ఆంధ్రప్రదేశ్ సాహిత్యకారుడు లుదే సాహిత్యక అని ప్రదేశ కలిగించే రీతిగా అనువదించారు తెలుగులోనికి ఈ భాగాన్ని సంస్కృతం నుండి. యిక ప్రసారం కటుడా చలా ఉత్తమస్థాయి సందర్శనమే. ముఖ్య పాత్ర అయిన పేట పాత్రను శ్రీ వెంకటేశ్వరరావుగారు అతి చక్కగా నిర్వహించారు. తక్కిన పాత్రధారులుకూడా తమతమ పాత్రలకు గానే పోషించారు. సాధారణంగా సంగీత విద్వాంసులు ఏ సంగీత నాటికలోనైనా పాత్ర ధారణ చేసినప్పుడు తమ సంగీత విద్యకు పని చెప్పకుండా వుండలేరు. అవసరం అయినా కాకపోయినా ఆ సంగీత కళలకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వకుండా వుండలేరు. అది పొరపాటు వారి లోపం కాదు. వారి విద్యత్తు లోపం. విద్వాంసులమని వారు మరువలేక పోవడం ఒక లోపం. నాటికలలోని పాటలకు, పద్యాలకూ సంగీతం వాహనం మాత్రమేనని వారు గ్రహించాలి. అలాగా రాగాల భావాలు నన్నిటినీ శాస్త్రీకరణ ఉపయోగించవలసిన పనిలేదు. సంగీత నాటిక అయినా ప్రధానంగా అది నాటికేనని జ్ఞాపకం వుంచుకోవాలి. ఈ లోపం చాలా నాటికలలో కనిపిస్తూ వుంటుంది. కొంతవరకు ఈ నాటికలో కూడా కనిపించింది. అది తప్పిస్తే యింకా అన్ని విధాల చాలా ఉత్తమమయిన కార్యక్రమంగా యింది.

తరువాత నేను విన్న ప్రసంగం సంగీతధారం సాయంత్రం గ్రామస్థుల రేడియో గోష్ఠిలోని ప్రసంగం. ఆ తరువాత హైదరాబాద్ నుంచి ధారావాహికంగా వస్తూ వున్న "ముందుచూపు" నాటిక. బాగానే వుంది. అయితే కథాకథనం కంటే సంభాషణలతోనే తృప్తిపడుతూ వున్నాడి రచయిత అయితే యింకా కొన్ని భాగాలయిన తరువాత కథాగమనం జరుగుతుందేమో. అంటే ఈ నాటిక చాలా భాగాలు సడుస్తుందేమో! ప్రసారం కాలేదట్టుంది. ప్రధాన సంస్థ (ప్రెస్‌కాన్ఫరెన్స్) కార్యక్రమం ప్రసారం చేశారు.

ఇక మళ్ళీ విందాం" కార్యక్రమం, ఇంకో "ఇదివరకు విత్రం" కార్యక్రమంగానో, శేష పిరం కోసం పాటలు కార్యక్రమంగానో తయారవుతోంది. శ్రోతలు చేర్చు చెప్పి వారి సెమ్మను పొంది, వారి వద్ద నుంచి క్లాసిక్స్ (వాసే ఉత్తరాలు రాబట్టుకునే పనుబారు పద్ధతిని మానుకోవాలి రేడియో వారు. వారికి ప్రజాదరం కార్యక్రమాల ప్రాముఖ్యం వల కలగాలి, యిలాటి పనిబారు పద్ధతుల వల్ల కాదు.

గురువారం రాత్రి ప్రసారమయిన అఖిల భారత రూపక కార్యక్రమం "స్పీడ్ విత్ కంఫర్ట్" బాగానే వుంది. జీవిత కథను తెలియించే రూపక కార్యక్రమం యింకా సన్నగా యింకో విధంగా వుండడానికి అవకాశం లేదు.

ఇక శనివారం హైదరాబాద్ నుంచి ప్రసారమయిన రెండు కార్యక్రమాలు మొదటిది సాయంత్రం 7.15కు ప్రసారమయిన రేడియో నివేదిక. చిత్రమేమిటంటే ఈ నివేదిక రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలో జరిగిన ఒక సదస్సుపై. విషయం అక్కడ స్థిపించిన ఒక కొత్త పరిశోధనా కేంద్రం. ఈ సదస్సులోని ప్రసంగాలన్నీ ఆంగ్లంలో. నివేదిక తెలుగులో. అందువల్ల ఈ కార్యక్రమంలో సుమారు 80 శాతం ఆంగ్లంలో మిగిలినది మాత్రమే తెలుగులో అది మాత్రం-తెలుగులో ఎందుకు నిర్వాహకులు నుంచి ధారావాహికంగా వస్తూ వున్న "ఇదివరకు విత్రం